# చౌటుప్పల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దశ, చౌటుప్పల్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ కోసం, నిజాం విముక్తి పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ప్రజా ప్రభుత్వంలో 'ప్రజా పాలన' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఆమోదయోగ్యమైన, పారదర్శకమైన పాలన అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చౌటుప్పల్ పట్టణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ, ప్రజా పాలన మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పొలెపల్లి లక్ష్మి ముత్తయ్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, కొయ్యడ శేఖర్, ఆలె శ్రీలత చిరంజీవి, బద్రి గాలయ్య, దేప రమ్య రాజు, పాక చిరంజీవి, ఉడుగు జ్యోతి రమేష్, బత్తుల జయమ్మ దాసు, చింతల ఉమామహేశ్వరి సాయిలు, బుడ్డ సురేష్, పిల్లలమర్రి మధుసూధన్, హన్మ మహమ్మద్, కోఆప్షన్ సభ్యులు పస్తం గంగరాములు, మహమ్మద్ బాబాషరీఫ్, షేక్ నబీబి జానీ బాబా, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ విభాగం పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం




**దశ, హైదరాబాద్:** సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మాసబ్‌ట్యాంక్‌లోని టీఎన్‌జీవో రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఊటు యశ్వంత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం భారత ప్రభుత్వంలో విలీనమైందని గుర్తుచేశారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్‌జీవో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. అనంతరం టీఎన్‌జీవో నూతన జెండాతో పాటు 'ఉద్యోగ గొంతుక' షణ్మాసిక పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాగ్న శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ మాధవ్‌గౌడ్, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డా. బూర నర్సయ్య గౌడ్



**దశ, హైదరాబాద్:** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ను కార్యక్రమం అనంతరం బేగంపేట్ విమానాశ్రయంలో డా. బూర నర్సయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా వీడ్కోలు పలికారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని చారిత్రక ప్రాధాన్యతతో స్మరించుకోవడంతో పాటు, విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

## అంబేద్కర్‌ను కించపరిస్తే ఊరుకోం

❖ *రచయితపై చర్యలు తీసుకోవాలని ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆనందరావు ఫిర్యాదు*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా "FABRICATED LEADER" పుస్తకం రాసిన రచయిత హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎంఏ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆనందరావు సూర్యాపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం డాక్టర్ ఆనందరావు ఆధ్వర్యంలో అంబేద్కరిస్టులు సూర్యాపేట పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనందరావు మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను "ఫేక్ లీడర్", "ఫేక్ డిగ్రీలతో హీరో అయ్యారు" అనే విధంగా చిత్రీకరిస్తూ పుస్తకం రాయడం అంబేద్కరిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని అన్నారు. రచయితపై వెంటనే కేసు నమోదు చేసి, పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని డాక్టర్ ఆనందరావు స్పష్టం చేశారు.

## బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో నాచారంలో ఆశీర్వాద దీపోత్సవం



**దశ, ఓయూ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా నాచారంలో ఆశీర్వాద దీపోత్సవాన్ని నిర్వహించారు. బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మోదీకి శుభాకాంక్షలు తెలుపుతూ దీపాలు వెలిగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి హాజరై దీపాలు వెలిగించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో దేశసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో భారత్ 'వికసిత భారత్' దిశగా ముందుకు సాగుతోందన్నారు.

## పెరియార్ ఆశయాలను కొనసాగిద్దాం

❖ *ఓయూలో ఘనంగా 147వ జయంతి వేడుకలు*

**దశ, ఓయూ:** స్వాభిమానం, ఆత్మగౌరవం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన పెరియార్ 147వ జయంతి వేడుకలను డీబీఎస్‌ఏ ఆధ్వర్యంలో బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా డీబీఎస్‌ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నలిగంటి శరత్ చమార్ మాట్లాడుతూ.. మహిళల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పెరియార్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. శాస్త్రీయ దృక్పథం, హేతువాద ఆలోచనలకు ఆయన మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు. పెరియార్ ఆశయాలను అధ్యయనం చేసి, బహుజనులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆత్మగౌరవ పోరాటాల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. పెరియార్ ఉద్యమాలు తమిళనాడు సామాజిక, రాజకీయ చరిత్రపై గణనీయమైన ప్రభావం చూపాయని తెలిపారు. న్యాయకళాశాల ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజల హక్కులు, సామాజిక రక్షణకు బలమైన పునాది వేసే ప్రత్యామ్నాయ రాజకీయాల నిర్మాణం అవసరమన్నారు. కార్యక్రమంలో డీబీఎస్‌ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్, డాక్టర్ ప్రభాకర్ చౌటి, డాక్టర్ సోమశేఖర్ మాదిగ, డాక్టర్ బైరి నరేష్, డాక్టర్ కోట శ్రీనివాస్, డాక్టర్ ఆర్.ఎల్. మూర్తి, డాక్టర్ అవ్వారు వేణు, కంచర్ల భద్రి, స్వాతి, పాపారావు, అరుణ్, ఉదయ్, నవీన్, మధుసూదన్ కాసర్ల, కరుణాకర్ బహుజన్, జంపాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి



❖ *వృత్తి నైపుణ్యాలను కాపాడుకోవాలి: అదనపు కలెక్టర్ కిరణ్మయి*

**దశ, రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేషు రామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వివిధ కుల సంఘాల నాయకులు హాజరై విశ్వకర్మకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. విశ్వకర్మ వృత్తుల్లోని వడ్రంగి, కమ్మరి, శిల్పి, కంచరి, స్వర్ణకార వృత్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని, ప్రతి కుటుంబంలో కనీసం ఒక్కరికైనా నైపుణ్య శిక్షణ అందించి సంప్రదాయ వృత్తులను కొనసాగించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. విరాట్ విశ్వకర్మను దేవశిల్పిగా, గొప్ప ఇంజినీర్‌గా కొనియాడారు. మానవ అవసరాలకు అనుగుణంగా అనేక నిర్మాణాలు, వస్తువులకు రూపకల్పన చేసిన నైపుణ్యానికి విశ్వకర్మ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెంకటాచారి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొత్తకురుమ మంగమ్మ, పీసీసీ కార్యదర్శి శివకుమార్, వివిధ కుల సంఘాల నాయకులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా వర్సిటీలో బహుజన విద్యార్థి మూమెంట్ ఆవిర్భావం




**దశ, ఓయూ:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా బహుజన విద్యార్థి మూమెంట్ సంఘం ఆవిర్భవించింది. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా సంఘం ఏర్పాటును ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు, నాణ్యమైన వసతులతో కూడిన వసతిగృహాల కోసం పోరాడుతామని ప్రతినిధులు తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో సామాన్యులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తామన్నారు. అసమానతలు, అంటరానితనం, మూఢనమ్మకాల నిర్మూలనతోపాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి అందరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో సంఘాన్ని చట్టబద్ధంగా నమోదు చేసినట్లు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా బాన్సువాడ వేదాంత్ మౌర్య, ఉపాధ్యక్షురాలిగా దుబ్బాక శివకళ్యాణి, ప్రధాన కార్యదర్శిగా మద్దెల సందీప్, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ లతీఫ్, కోశాధికారిగా నేనావత్ ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, నవీన్, న్యాయ సలహాదారుగా పానుగంటి ప్రవీణ్ ఎంపికయ్యారు. మహనీయుల ఆలోచనలు, మేధావుల జ్ఞానాన్ని విద్యార్థులు, ప్రజల్లోకి తీసుకెళ్లి నిష్పాక్షికంగా వారి పక్షాన నిలబడి పోరాడతామని వేదాంత్ మౌర్య తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, స్కాలర్లు, విద్యార్థి నాయకులు సందీప్, అంజన్‌కుమార్, నవీన్, శ్రీశైలం, లోకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహహింస, బాలకార్మిక వ్యవస్థపై పోరాడాలి



❖ *చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పిలుపు*

**దశ, చౌటుప్పల్:** గృహహింస నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, లింగ సమానత్వంపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. సొసైటీ ఫర్ యాక్షన్ విత్ రూరల్ పూర్ (SARP) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గృహహింస నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, లింగ సమానత్వంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యాడ రజిని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా NGO సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గృహహింసను అరికట్టడంతో పాటు POCSO చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమని వివరించారు. బాలకార్మిక వ్యవస్థను అట్టడుగు స్థాయి నుంచే నిర్మూలించేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు చింతల ఉమామహేశ్వరి సాయిలు, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి షేక్ నా బేబీ, పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కర్నాటి వరలక్ష్మి, రాపోలు కావ్య, సూర్యపల్లి రాధిక, స్వచ్ఛంద సంస్థ రిసోర్స్ పర్సన్ వినీల, సంస్థ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# తాండూర్ లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

❖ *యాలాల సంగాయిపల్లి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..*

❖ *తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే..*

❖ *గిరిజన రిజర్వేషన్ల పెంపు కేసీఆర్ చారిత్రాత్మక నిర్ణయం: పైలెట్ రోహిత్ రెడ్డి*



**తాండూర్, దశ ప్రతినిధి:** గిరిజనుల సంక్షేమానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషికి గుర్తుగా యాలాల మండలంలోని సంగాయిపల్లి తండా వాసులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పైలెట్ రోహిత్ రెడ్డి, తండావాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్ గారిదే అని అన్నారు. 2022 సెప్టెంబర్ 17న గిరిజనుల రిజర్వేషన్ల పెంపుపై కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గుర్తు చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవని అన్నారు. గిరిజన విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు చేశారన్నారు. విద్యా-ఉద్యోగ అవకాశాల కల్పన, గిరిజనుల భూములకు సంబంధించిన 37,779.79 ఎకరాల అంశం చివరికి సాధ్యం కానిది కేసీఆర్ చేసి చూపించారన్నారు.

రాష్ట్రంలో 183 గిరిజన గురుకులాల ఏర్పాటు, గిరిజనుల కోసం ఇళ్ల నిర్మాణం, పలు సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ఆయన, ఈ సందర్భంగా కేసీఆర్‌ను గిరిజన బాంధవుడు గా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సిద్రాల శ్రీనివాస్, రమేష్, రామచంద్రా రెడ్డి, విక్రాంత్, నారాయణ, సుక్యా నాయక్, తార్య నాయక్, గణేష్, తండావాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

❖ ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ఆన్‌లైన్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి.
❖ కాంగ్రెస్ శ్రేణులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య పిలుపు.




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట: నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నెల 19న కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యానిలయంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాకు సూర్యాపేట నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ప్రతి గ్రామం.. ప్రతి వార్డులో హెల్ప్ డెస్క్**

సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రత్యేక ఆన్‌లైన్ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి యువతకు జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించాలని కోరారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఉద్యోగాల వివరాలు, అర్హతలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర అంశాల్లో యువతకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అర్హులైన నిరుద్యోగ యువతను గుర్తించి, వారిని సమన్వయం చేసి జాబ్ మేళా జరిగే కోదాడకు పెద్ద సంఖ్యలో తరలించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతో పాటు భవిష్యత్తుపై భరోసా ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకునేలా వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, గుడిపాటి నర్సయ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## భక్తులను ఆకట్టుకుంటున్న హెచ్‌ఎంటీ నగర్ కా రాజా



**దశ, ఓయూ:** హెచ్‌ఎంటీ నగర్‌లో ఏర్పాటు చేసిన 'హెచ్‌ఎంటీ నగర్ కా రాజా' గణేష్ మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మహాభారతంలోని పలు ఘట్టాలను ప్రతిబింబించేలా మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. గణనాథుడి దర్శనానికి వచ్చే భక్తులను ఆకట్టుకునేలా వివిధ మహాభారత సన్నివేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ మహేశ్వర్‌రెడ్డి మండపాన్ని సందర్శించి గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్ల వివరాలను తెలుసుకున్నారు.



## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**దశ, ఓయూ:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం సైన్స్ కళాశాల బస్టాండ్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కోకన్వీనర్ కమల్ సురేష్ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి అమరులకు నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను భావితరాలకు అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పృథ్వితేజ, అలివేలు రాజు, హరిప్రసాద్, దృహన్, గంధం నరేందర్, వెంకటేష్, గెల్లు శేఖర్, మోక్షిత్, దినేష్, విజయ్‌సింగ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు..






❖ గణనాథుడికి విద్యార్థులు ప్రత్యేక నైవేద్యాలు..

**దశ, ఓయూ:** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ చెంగిచెర్ల శాఖలో గురువారం వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యూకేజీ, 5, 7వ తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇళ్లలో తయారు చేసిన వివిధ రకాల నైవేద్యాలను పాఠశాలలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడికి సమర్పించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రసాదాలను అందరికీ పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రసాదం పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ బుచ్చి రెడ్డి, డైరెక్టర్ సాయిరాం రెడ్డి, ప్రిన్సిపాల్ కేథరిన్ రెడ్డి మార్గదర్శకత్వంలో కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు భవాని, పి.సంధ్య, స్టెఫీ, అమ్రీన్, గాయత్రి, దివ్య, అమిత, శ్రావ్య, నందిని, అలియా పర్వీన్, అబ్దుల్ అఫీజ్, ఉమాదేవి, తహెరా సుల్తానా, నాగమణి, కె.స్వాతి, దామోదర్ హిందీ, మనీషా కంప్యూటర్, అపర్ణ జీకే, అనిత ఫ్రంట్ ఆఫీస్, నవ్య టీచర్, ఫణి కరాటే తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**దశ, ఓయూ:** శ్రీ మణికంఠ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో భజనలు, పాటలు పాడుతూ స్వామివారిని కొలిచారు. కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో భజనలు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాల ఎదుట ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**దశ, ఓయూ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'సేవా సంకల్పం-ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో భాగంగా మోదీ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాద దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, సికింద్రాబాద్ బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి, బీజేపీ సీనియర్ నాయకుడు శారద మల్లేష్, తార్నాక డివిజన్ అధ్యక్షుడు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు. మోదీ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, అనంతరం ప్రధానమంత్రిగా దేశ సేవలో కొనసాగుతున్న ప్రస్థానాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సామాజిక శాస్త్ర విభాగం రీసెర్చ్ స్కాలర్ డా. జాడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.




## తార్నాకలో ఘనంగా తెలంగాణ లిబరేషన్ డే వేడుకలు

**దశ, ఓయూ:** తార్నాక చౌరస్తాలో తెలంగాణ లిబరేషన్ డే సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం ఎంతోమంది చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, వీరన్న, సంపత్, రాధాకృష్ణ, సత్తిరెడ్డి, సుబ్బారావు, రామచంద్రారెడ్డి, కిరణ్ గౌడ్, టెంపుల్ సాయి, శివారెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానికేశ్వరి నగర్‌లో వైభవంగా గణేష్ ఉత్సవాలు

*ముఖ్య అతిథిగా గండికోట కుమార్*

**దశ, ఓయూ:** మానికేశ్వరి నగర్‌లో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమాల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి, వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ సభ్యుడు గండికోట కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రీ స్టార్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, లిటిల్ ఫ్లవర్ యూత్ అసోసియేషన్, భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. టీం మహారాజా ఆధ్వర్యంలో బొంత వెంకటేష్ కుమారుడు నాగరాజు నిర్వహించిన మహా పడిపూజలోనూ పాల్గొని ప్రత్యేక అభిషేకం చేశారు.



## వినాయక నిమజ్జనంలో పోలీసుల సందడి..

*పోలీస్ సిబ్బంది డాన్స్ చేస్తూ నిమజ్జనానికి బయలుదేరిన గణపయ్య..*



**దశ, ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక నిమజ్జన వేడుకలను పోలీసులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు, ఎస్ఐలు భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యాండ్ మేళాలతో సంగీతానికి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళా పోలీసుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకున్నాయి. భక్తి భావంతో గణనాథుడిని సాగనంపారు.

## మోదీ జన్మదినం సందర్భంగా దీప ఆశీర్వాదం



**దశ, ఓయూ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా 'దీప ఆశీర్వాదం' కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద దీపాలు వెలిగించి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మోదీ చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక శ్రేయోభిలాషులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ఉద్యమకారుల రాష్ట్ర సదస్సుకు ఆహ్వానం

**దశ, ఓయూ:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, హక్కులు, గుర్తింపు, సంక్షేమ అంశాలపై చర్చించేందుకు ఈ నెల 27న యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్‌రెడ్డిని నిర్వాహకులు తార్నాకలోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ, వారికి అందాల్సిన గౌరవం, సంక్షేమ చర్యలు తదితర అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులు, సంఘాల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా పాలనను మరింత బలోపేతం చేద్దాం

❖ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా డీసీసీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (రెడ్‌హౌస్)లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా రాచరిక పాలన నుంచి విముక్తి పొంది తెలంగాణ భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజల హక్కులు, గౌరవం, సంక్షేమాన్ని కాపాడుతూ పారదర్శకత, సమానత్వం, ప్రజల భాగస్వామ్యంతో కూడిన ప్రజా పాలనను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.




## వీరుల త్యాగాలను భావితరాలకు అందించాలి



**దశ, ఓయూ:** పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 79వ హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొని ప్రత్యేక ప్రదర్శనను సందర్శించారు. ప్రదర్శనలో హైదరాబాద్ విమోచన పోరాటం, అమరవీరుల త్యాగాలు, నాటి చారిత్రక ఘట్టాలను వివరించారు. 2022 నుంచి హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే సంప్రదాయం ప్రారంభమైందని, ఇందుకు జి. కిషన్‌రెడ్డి కీలకంగా కృషి చేశారని బండ కార్తికా రెడ్డి ఉపరాష్ట్రపతికి వివరించారు. వీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.